కామెడీ కథ

టూరిస్ట్ బస్సు మూడుసార్లు ఆగిపోయి నాలుగోసారి ఎలాగోలా ( యలుదేరింది. ''హమ్మయ్యా''అని ఊపిరి పీల్చుకున్నారు బస్సులోని వా ందరూ! కానీ వా ి ఆనందం ఎంతోసేపు నిలువ లేదు. ఇంతలోనే ప ల్లీ బస్సులోని వారు ఎవరో ''ఆపండి...బస్సాపండి''అంటూ గట్టిగా అరిచారు.

# ప్రయాణంలో పరిగములు

''ఇంక బస్సు ఆపడం నావ కాదు బాబోయ్'' అంటూ వెంటనే ఇంజన్ ఆఫ్ సి రెండుచేతులతో తలపట్టుకుని కూర్చున్నాడు ( వర్.

అతను బస్సు స్టార్ట్ చేయడ ), ఇంతలో ఎవరో ''ఆపండి...బస్సాపండి'' అ అరవడం...ఇప్పటికి నాలుగుసార్లు స్టార్టు చేసి ఆపాడు. ''ఇక ఈ స్టార్టింగ్ ట్రబుల్‌ను నేను భరిం లేను నాయనోయ్! అందరూ వచ్చేశారని నిర్ధారిం ుకున్నాక చెప్పండి, అప్పుడు స్టార్ట్ చేస్తాను బం ని...'' అంటూ సీటులో నుండి డోర్ తెర ుకుని క్రిందకు దూకాడు డ్రైవరు.

ఆయాసపడుతూ గబగబా బస్సులోకి అడుగు పెట్టిన పానకాలరావు టూర్ ఆర్గనైజర్‌పై విపరీతంగా మండిపడ్డాడు.

''ఏంటయ్యా. బస్సును స్టార్టింగ్ పాయింట్‌లో ఆపకుండా అప్పుడే కి ోమీటర్ దూరం వచ్చేస్తే ఎలా?!''

''అలా కోప్పడకండి సార్ ..అందరూ వచ్చేశారు కదా అని బస్సు స్టార్ట్ యడం, ఇంతలో ఎవరో ''ఆపండి'' అని అ వడంతో డ్రైవర్ బస్సును ఆఫ్ చేయడం... అద ప్రారబ్దమో ఖర్మ ఆగిన బస్సు కదలనని ఒకటే ప ంరాయిస్తుందివేళ.

ఆగిపోయిన బస్సును స్టా చేయడం కోసం నెట్టాల్సి వస్తోంది. ఆ విధంగా ెట్టుకుంటూ కిలోమీటర్ దూరం వచ్చేశా ... కానీ ఏం చేస్తాం...పాపం మాకష్టమర్లకు ఇప్పటికీ ఆ బాధ తప్పేట్టులేదు సార్'' టూర్ ( ర్గనైజర్ మాటలు పూర్తికాక ముందే...బస్సుల ) మగాళ్లందరూ పానకాలరావును నెట్టుకుం ూ క్రిందకు దిగారు...బస్సును నెట్టడం కో ం!

ఇంకెవరూ వచ్చేవాళ్లు లేర డ్రైవర్‌కు నెమ్మదిగా నచ్చజెప్పి అతన్ని సీట్‌లో కూర్చోబెట్టి బస్సు నెట్టి చివరికి ఎలాగైతేనేం బస్సు నింపాదిగా బయలుదేరి ది బెంగుళూరు, మైసూర్ యాత్రకు.

ందరికంటే ఆలస్యంగా వచ్చిన పానకాలరావుకు పాపం ఖాళీ సీటు ఎక్కడా కనిపించలేదు. దాం ో ఆర్గనైజర్‌తో మళ్లీ గొడవకు దిగాడు.

''టికెట్ డబ్బు మొత్తం కట్టించుకున్నావ్గా... సీట్ చూపించుమరి! టూర్ మొత్తం నన్ను నిలబెట్టి చంపుతావా ఏం?'' జారిపోతున్న పంచెను పైకి లాక్కోవడంలో బ్యాలెన్స్ తప్పి ఆర్గనైజర్ ొక్కా పట్టుకుని గుంజాడు.

''ఏంటయ్యా బాబు నీ దబాయింపు? చొక్కా పట్టుకుంటున్నావు. కొడతావా...ఏదీ కొట్టు చూద్దాం... అంటూ ముందు ముందుకొచ్చాడు ఆర్గనైజర్.

''ముందునాకు సీట్ చూపించు....చూపించకపోతే అప్పుడు కొడతా మొహం మీద'' అన్నాడు పాన ాలరావు.

''నీకు సీట్ చూపించనంటే చూపించను... ఏదీ మొహం మీద కొట్టు చూద్దాం'' మరింత రెచ్చిపోయాడు ఆర్గనైజర్.

ఇంతలోపు పంది పిల్ల బస్సుకు అడ్డురావడంతో డ్రైవర్ సడెన్‌బ్రేక్ వేయడంతో దెబ్బలాడుకుంటున్న ఇద్దరూ తూలి దబ్బున క్రిందపడ్డారు. ఇద్దరి మ క్కలూ పచ్చడయ్యాయి.

ాళ్లిద్దరినీ లేపి... సర్దిచెప్పి పానకాలరావుకి సీటు చూపించమని ఆర్గనైజర్‌ని ఆదేశించాడు అప్ప నరసయ్య.

ఆర్గనైజర్‌కు అప్పలనరసయ్య రెగ్యులర్ కష్టమర్. పైగా స్నేహితుడునూ! అతడి మాటలకు శాంతించి ఆర్గనైజర్ ఓ మారు బస్సునంతా ా చాడు.

డ్రైవర్ వెనుక సీట్లో మూడేళ్ల పిల్లాడొకడు కూర్చుని వుండడం చూసి, ఆ పిల్లాడి తండ్రితో

''ఏంటిసార్. మూడు సంవత్సరాల చిన్నపిల్ల వాడిని దర్జాగా పెద్దవాళ్ళు కూర్చునే సీట్లో కూర్చో బెట్టారు. మీ అబ్బాయికి మీరు టికెట్ కొనలే దుగా...లేపండి...లేపండి...ఆఁ...అదుగో సార్...ఇక్కడకు రండి...ఇక్కడ కూర్చోండి'' అంటూ పానకాలరావును దగ్గరకు పిలిచి అక్కడ కూర్చోమని అన్నాడు.

ఆనందంగా వెళ్లి అక్కడ దర్జాగా కూర్చున్నాడు పానకాలరావు.

తనకు సీటు లేకుండా చేసిన పానకాలరావు వంక బిక్కమొహం వేసుకు చూస్తున్న పిల్లాణ్ణి చూసి ముచ్చటపడి వాడ్ని తన ఒళ్ళో కూర్చోబెట్టుకున్నాడు. ఆర్గనైజర్ తన సీట్లో కూర్చుంటూ పక్కనే ఉన్న అప్పలనరసయ్యతో అన్నాడు.

''చూడు కప్పలనరసయ్యా...తెలివి ఒకరి సొత్తేం కాదు... అది అందరిదీ...ఏమంటావ్''

''తెలివి అందరికీ ఉంటుందేమో కానీ. జ్ఞాపకశక్తి మాత్రం కొందరికే ఉంటుంది. ముఖ్యంగా నీలాంటి శుంఠలకు తలలో మట్టి కూడా ఉండదు. అంతా డొల్లే...''కోపంగా అన్నాడు అప్పలనరసయ్య.

''ఆఁ...''నోరు వెళ్లబెట్టాడా ఆర్గనైజర్.

''లేకపోతే నీకు ఎన్నిసార్లు చెప్పాలి. నా పేరు కప్పలనరసయ్య కాదు. అప్పలనరసయ్య అని''

''వార్నీ...నీ కోపానికి అదటయ్యా కారణం...సరే ఇకపై కరెక్టుగా పిలుస్తాలే నీపేరును'' హామీ ఇచ్చాడు ఆర్గనైజర్.

ఇంతలో ఓ యువతి బస్సు కదుపులకు కడుపులో దేవినట్లై...ఓక్..ఓక్ మంటూ వాంతి చేసుకోసాగింది.

''ఈవిడెవరో...బస్సెక్కాక నెలతప్పినట్లుంది..'' కిసుక్కున నవ్వి చెప్పాడు వెనుక సీట్లో కూర్చున్న శాల్తీ. వెంటనే ఠంగ్‌మంటూ ఒక శబ్దం వినిపించింది. అది వాళ్ళావిడ అతడి బట్టతలపై చెంబుతో మొట్టిన శబ్దం. అంతే...అర సెకనులో అక్కడ మళ్లీ నిశ్శబ్దం ఆవరించింది.

''మహిళలకూ, మంత్రులకు ప్రత్యేకసీట్లు కేటాయించినట్లు...డొక్కునే వాళ్లకు కూడా విండో సీట్లు కేటాయిస్తే ఎలా ఉంటుందంటారు?'' ఆర్గనైజర్‌కేసి చూస్తూ అన్నాడు అప్పలనరసయ్య.

''బాగానే ఉంటుంది'' ఆర్గనైజర్ మాటలు పూర్తికాక ముందే ''ఓక్...ఓక్...'' అంటూ శబ్దం చేసి వాంతి వస్తున్నట్టు సైగ చేశాడు అప్పల


రసయ్య. విండోసీట్ నుం తాను తప్పుకుని అప్ప లనరసయ్యకి దాన్ని ఆఫర్ సేశాడు ఆర్గనైజర్.

''విండోసీట్లో కూర్ వడానికి ఎంత నాటకం ఆడాడు...''కోపంగా ప ) పటపట కొరికాడు ఆర్గనైజర్.

ఇంతలోనే అందరి ండెలు అదిరేలా ఉన్న ట్లుండి కెవ్వున అరిచాడు నకాలరావు.

ఆ అరుపునకు ''ఏమైంది...ఏమైంది'' ఆత్ర తగా అడిగారు ఒకరిద్దరు.

''పాడు పిల్లాడు బట్టలు తడిపేశాడు కదండీ...'' అంటూ క్కుని లేచి నిలబడి తన ఒళ్ళో కూర్చోబెట్టు కున్న పిల్లవాణ్ణి సీట్లో దేసాడు పానకాలరావు.



మళ్లీ తన సీట్ తనకు దక్కినందుకు మహదానందంగా వా డి ఒళ్ళో నిశ్చింతగా త వాల్చాడు వాడు.

''తెలివి ఒక్కడి సొత్తేం కాదు... అది అందరి దీనూ...ఏమంటావ్?'' ఆర్గనైజర్ను ఉద్దేశించి అన్నాడు అప్పలనరసయ్య.

ఎవడి తెలివి గురి అతడు ఆమాట అన్నాడో అర్థంకాక..

''ఒప్పుకోక ఛస్తానా? అంటూ మళ్లీ పళ్ళు పటపటా కొరికాడు ఆర్గ ర్.

''పిల్లాడే బట్టలు పాడనడానికి రుజువు ఏమిటి?''కిసుక్కున్న న అన్నాడు వెనుక సీట్లో కూర్చున్న శాస్త్రీ.

ఆ వెంటనే మళ్లీ ఠం ముంటూ శబ్దం వినిపిం ంది. అరసెకనులో మళ్లీ అక్కడ నిశ్శబ్దం రాజ్యం లింది.

''ఇప్పుడు నేను ఎక్కడ కూర్చోను'' ఆర్గనైజ ని నిలదీశాడు పానకాలరావు.

''నెత్తిన...'' అన్నాడు ఆర్గనైజర్.

''ఆ...''

''అదే...బానెట్ నెత్తిన కూర్చోండి... ఇంకెక్కడా చోటు లేదు మరి''

''అదే సరైనచోటు...ఆ వేడికి తడిసిన ప్యాంటు ఆరుతుంది''కిసు క్కున వెనుక సీటు శాస్త్రీ నవ్వడం..ఆ వెంటనే ఠంగ్, ఠంగ్ మంటూ రెండుసార్లు శబ్దం వినిపిం ంది. మళ్లీ అరసెకనుకల్లా అక్కడ నిశ్శబ్దం అలు ముకుంది.

అబ్దుల్ అల్లాబకషు

ఇక వేరే గత్యంతరం లేక పానకాలరావు బానెట్ మీద కూర్చున్నాడు. మెల్లమెల్లగా చీకట్లు క్రమ్ముకోసాగాయి.

అందరూ క్రమంగా నిద్రలోకి జారుకుంటూ ఉండడంతో డ్రైవర్ లైట్లు ఆఫ్ చేశాడు.

బానెట్ మీద కూర్చున్న పానకాలరావుకు నిద్రపోవడానికి అసౌకర్యంగా ఉండడంతో లాభం లేదను కుని...బస్సు మధ్యలో జర్ల నడిచేదారిలో...దుప్పటి పరచి పడుకున్నాడు.

బస్సు చీల్చుకుంటూ దూసు కుపోసాగింది. అలా ఎన్ని గంటలు బస్సు ప్రయాణించిందో తెలియదు.

ఇంతలో ఎవరో క్రింద పడుకున్న పానకాలరావుపై నడుచుకుంటూ వెళ్లడంతో... ''దొంగ...దొంగ'' అని అరుస్తూ లేచి కూ న్నాడు.

ఆ చప్పుడుకి ఆర్గనైజర్ మేల్కొని '' కోండి...పట్టుకోండి'' అని గట్టిగా అరి డ్రైవర్ లైట్లు వేశాడు.

''బస్సు నడుస్తుండగా దొంగలు పడడం టండీ'' అన్నాడు అప్పలనరసయ్య.

''బయటనుండే దొంగలు పడాలని ఏము బస్సులోని వాళ్ళే దొంగతనానికి పూనుకుని వచ్చుగా?!'' కళ్ళు వింతగా తిప్పుతూ అ ఆర్గనైజర్.

''అసలింతకీ ఏమైందండీ .?'' పానకాలరావు ప్రశ్నించాడు అప్పలనరస య్య.

''మాంఛి నిద్రలో ఉన్నానండి బాబూ....ఇంతలో ఎవరో నా నడుచుకుంటూ వెళ్లారు. దాంతో బస్సులో ద ంగలు పడ్డారేమో నన్న కంగారులో...దొంగలు.. దొంగలు అని అరి చానండీ...ఇంతకీ ఆ దొంగ చ్చినోడు ఎక్కడ దాక్కున్నాడో...ఏమో?''

ఇంతలో చివరిసీటు దగ్గ నిలబడ్డ పెద్దమ నిషి-

''నాయనా! నాకు రోజూ లుగున్నరకి మెల కువ వచ్చేస్తుంది...నిద్ర లేచిం మార్నింగ్ వాక్‌కి వెళ్లడం నాకలవాటు. ఇప్పుడే నా బస్సు వేగంగా పరుగెడుతుంది. ఎలా అని ఆ లోచించాను. సరే, ఏం చేద్దాం...ఇవ్వాళ బస్సులో సరిపుచ్చుకుందా మని అటునుండి ఇటు వైపుకు నడిచాను.

నువ్వు క్రింద పడుకున్న విషయం నాకేం తెలుసు నాయనా. నీ మీద నుండి నడుచు కుంటూ వచ్చేశానన్నమాట. దయచేసి ఏమనుకోకు బాబూ... చీకట్లో అస్సలు ఏమీ కనిపించలేదు.''

''ఏడ్చినట్టుగానే ఉంది మీ వాకింగూ మీరూను... ంతకీ ఇప్పుడు నేను ఎక్కడ క ర్చో వాలి...'' ఆర్గనైజర్‌ను మళ్లీ ట్టిగా నిలదీశాడు పానకాలరావు.

''డ్రైవర్‌ని లేపి ఆ ట్లో కూర్చో... అదే నీకు రైన చోటు...'' కిసుక్కున న డం వెనుక శాల్తీ పూర్తిచేయక వ నుపే ముచ్చటగా ముమ్మారు రంగ్ మంటూ వాయించింది వా విడ. అరసెకనుకంతా నిశ్శబ్దం నా మాడసా గింది.

మరుసటిరోజు.. యా కులంతా బెంగు ళూరు, మైసూరు చూశారు బృందావన్‌గార్డెన్, కబ్బన్‌పార్క్, లాల్‌బాగ్, మై సూరు మహారాజా ప్యాలేస్, చాముండేశ్వరి ఆల యం, విధానసౌధ, నేషనల్‌పార్క్ వంటి ముఖ్యమైన ప్రదేశాలన్నీ ఎంతో సరదాగా తిలకించారు. చిక్‌పెట్, మెజిస్టిక్ వంటి చోట్ల షాపింగ్ చేశారు.

ఉదయం నుండి సాయం ం వరకూ తిరిగి తిరిగి అలసిపోవడంతో కాస్త శాంతిగా ఉంటుం దని ఓ పార్క్ ముందు బస్సు ఆపించాడు ఆర్గనై జర్.

బిలబిలమంటూ పార్కు లోకి వెళ్లారందరూ... గుంపుగు పు లుగా చెట్ల క్రింద చేరి హా గా కబుర్లు చెప్పుకోసాగారు. కొంతమంది పచ్చగడ్డిపై నడుము వాల్చారు. పార్క్ దగ్గర ఐస్‌ఫ్రూట్స్ అమ్ముతుంటే పిల్లలందరూ బిలబిలమంటూ జేరి తలా ఒక ఐస్‌క్రీం కొనుక్కున్నారు.

నకూ ఐస్‌క్రీం తినాలనిపించడంతో వెళ్లి ఓ ఐస్ ం కొనుక్కొచ్చాడు అప్పలనరసయ్య.

డీ త్రాగుతున్న ఆర్గనైజర్ పక్కన కూర్చుంటూ ''ఎవరేన్నైనా చెప్పండి...బెంగు ళూరు బెంగుళూరే...ఆఖరుకు ఈ ఐస్‌ఫ్రూట్ కూడా త్వరగా కరగడం లేదంటే నమ్మండి'' అన్నాడు ఐస్‌ఫ్రూట్‌ని అబగా నాకుతూ.

''బెంగుళూరు అంటేనే చల్లని ప్రదేశం...

ఇక ఈ చల్లని ఐస్‌ఫ్రూట్

మెల్లగా కరక్కుండా ఘస్తుందా చెప్పు... అన్నాడు పొగవదులుతూ ఆర్గనైజర్.

''దీన్ని కొని ఐదు నిముషాలు కావస్తుంది... అయినా ఇంతదాకా దీని రుచి ఏమిటో తెలియ దంటే చూడండి దీని గొప్పతనం ఏమిటో... లెఖ్ఖన మనం మన ఊరు వెళ్లేంతవరకూ దీన్ని మనం హాయిగా చప్పరిస్తూ ఉండవచ్చు...'' అన్నాడు అప్పలనరసయ్య ఐస్‌ఫ్రూట్‌ను రెండు పులా నాకుతూ.

దాంతో నవ్వాగింది కాదు ఆర్గనైజర్‌కి.

''అయితే కప్పలనరసయ్యా!



## జానీ-బైరాగి

పవర్ హీరో పవన్ కల్యాణ్ ఏం చేసినా సెన్సేషనే! తొలిప్రేమ నుంచి ఖుషీ వరకూ ఓ సెన్సేషన్ క్రియేట్ చేశాడు. ఫైట్స్, సాంగ్స్, సీన్స్, లొకేషన్స్... అన్నీ డిఫరెంట్‌గా వుండాలని తాపత్రయపడే హీరో ఇతను. అందుకే ఇతను సంవత్సరం గ్యాప్ తర్వాత తన సినిమాను తనే డైరెక్ట్ చేసుకుంటు న్నాడు. ఆ సినిమాకి 'జానీ'గానీ 'బైరాగి'గానీ పేరు వుండొచ్చంటు న్నారు. ఓకే పవనూ! ప్రేక్షకులు తమరి సినిమాకోసం వెయిటింగిక్కడ. డోంట్ ఫర్ గెట్టు!

-ప్రియ

నువ్వు ఇంత వరకూ చప్పరించింది కాగితాన్నా...'' నవ్వుతూ బీడీ నోట్లో పెట్టుకు న్నాడు.

''స్టాపిట్'' కోపంతో ఊగిపోతూ గట్టిగా అ చాడు అప్పలనరసయ్య.

బీడీ పొగనూ, నవ్వునూ ఏకకాలంలో ఆ అలాగే గుక్కప్పగించి చూస్తుండిపోయాడు ఆర్గ నైజర్.

''నీకెన్నిసార్లు చెప్పాలి. నాపేరు అప్పలన సయ్య అని'' అన్నాడు అప్పలనరసయ్య.

''ఓ...ఔను కదూ...మరిచేపోయాను ఏమనుకోకు సారీ'' మాటలతో పాటు పొ కూడా బయటకు వచ్చింది.

''చూడు, నా పేరు అప్పలన సయ్య. అప్పల అంటే తెలుగులో పిండివంటలు. అది గుర్తుపెట్టుకో పప్పులు గుర్తుపెట్టుకో సరిపో తుంది...'' ఆర్గనైజర్‌పై ఉన్న కోప కొద్దీ కారిపోతున్న ఐస్‌ఫ్రూట్‌ను గ గబా నాకి పుల్లను అవతలకి విసిరిక ట్టాడు అప్పలనరసయ్య.

ఇక ఖాళీ అయిన బస్సులో...ఖాళీగా ఉన్న సీట్లో...హాయిగా తనివితీరా...దొర్లుతున్న పాన లరావుకు టైం పాస్ అవ్వడం కష్టం అని

చింది. లేచి కిటికీలోను ...పి తల బయటకు పెట్టి చూశాడు.

అందరూ హుషారు...చలాకీగా కని పించారతని కళ్లకు. ...వాపు అందరూ ఏవేవో తృప్తిగా నెమరువే...కుంటున్నారు.

''అతనికీ ఏదైనా ...ాలనిపించింది. అటూ ఇటూ చూశాడు... దూరంగా ఓ చెట్టు క్రింద ఓ ముసలా... వేరుశనక్కాయలు అమ్ముతూ కనిపి...చింది. బస్సు దిగి ముసలామె దగ్గరకు ...ెళ్లి ఐదురూపాయలకు వేరుశనగకా...ు ఇవ్వమన్నాడు.

పాపం! ఆ ముసలా... దగ్గర అన్ని శనక్కాయలు కట్టి...డానికి సరిపడా కాగితం లే...యింది.

''ఏంరేం పర్లేదు.. ...ో ప్రాబ్లెం..'' అంటూ తన ప్యాంటు జేబులో నుం... కర్చీఫ్ తీసి తన అరచేతులలో ...చుకుని అందులో పొయ్యమన్నా...

ముసలామె అలాగే వేసింది..కర్చీఫ్ నిండిపోయింది.

పానకాలరావ్ హుషా...గా ఓ పదడుగులు వేసి ఉంటాడేమో. ఇంతలో హఠాత్తుగా ఓ వ్యక్తి అతనికి ఎ...రయ్యాడు. ఆ వ్యక్తి కూలింగ్ గ్లాసెస్ అ...్మే వ్యక్తి.

తలపైన ఓ పది కూ...ంగ్ గ్లాసులు... చొక్కా ముందు భా... ఓ యాభై కూలింగ్ గ్లాస్‌లు, భు...ల నుండి మణికట్టు వరకూ రెండు చేతుల... కలిపి ఒక యాభై కూలింగ్‌గ్లాసులు వెరసి అ...డి ఒంటినిండా కూలింగ్గ్లాసుల మయంగా ఉంద...

పానకాలరావు ఏమీటి...న్నట్టు అతని వంక పరిశీలనగా చూడడంతో ఆ ...క్తి టక్కున ఓ కూలింగ్గ్లాస్ స్టైల్‌గా తిప్పి పాన...లరావు కళ్లకి సొగసుగా తగిలించాడు.

ఉన్నట్టుండి కళ్లము...ు ఏమీ కనిపించకపోయేసరికి బిత్తరపోయి ...క్కులు చూడసాగాడు పానకాలరావు.

''ఎలా ఉంది? బాపు...ా?'' అంటూ ఆ వ్యక్తి చొరవగా పానకాలరావు చేతిలోని వేరుశనక్కాయలు తీసుకుని ఒలిచి ...ెండు గింజలు నోట్లో వేసుకున్నాడు.

''వద్దు..నాకొద్దు... ఎంతో కంగారుగా అన్నాడు పానకాలరావు.

''పోనీ... ఇది చూడ... '' అంటూ మరొకటి తగిలించి రెండు శనక్కా...యలు తీసుకుని ఒలిచి



## సిమ్రాన్ ఖర్మ

**కమల్‌హాసన్ సినీ జీవితంలో హీరో ఏమోగానీ రియల్ లైఫ్‌లో నెంబర్ వన్ విలన్. నా అనుభవపూర్వకంగా చెబుతున్నాను. ఇప్పటికైనా సిమ్రాన్ తెలివితో ప్రవర్తించకపోతే కమల్ ట్రాప్‌లో పడిపోతుంది. ఆ అమ్మాయికి ఇక భవిష్యత్ ఉండదు- అని ఆయన మాజీ భార్య వాణి పబ్లిక్‌గా చెబుతోంది. అయినా సిమ్రాన్ వినకపోతే ఆవిడ ఖర్మ మరి!**

-ప్రియ

తినసాగాడు.

''ఒరేయ్...తెల్లారే నీకు మంచి గిరాకీ తగిలినట్టుందే'' అంటూ మరో వ్యక్తి అక్కడికొచ్చి పానకాలరావు చేతిలో నుంచి తనూ చొరవగా గుప్పెడు శనక్కాయలు తీసుకుని తినసాగాడు.

అతడి చర్యకు మరింత కోపం తెచ్చుకున్నాడు పానకాలరావు.

''నో...నహీ...'' కన్నడం రాకపోవడంతో హిందీ, ఇంగ్లీష్ కలగలిపి అరిచాడు పానకాలరావు.

''ఇది చూడు.. ఫస్ట్‌క్లాస్‌గా ఉంటుంది నీకు'' అని మరొకటి తగిలించాడు కళ్లద్దాలు అమ్మే వ్యక్తి అతని మాటలు వినకుండా.

పానకాలరావులో కంగారు మొదలైంది. ''నా దగ్గర డబ్బుల్లేవ్'' అన్నాడు.

''ఎంత..వందరూపాయలేగా? చీప్ అండ్ బెస్ట్...'' అని వేరుశనక్కాయలు అందుకుని తినసాగాడు.

''ఉహూఁ... లేవు నాదగ్గర...'' బింకంగా అన్నాడు పానకాలరావ్.

''పోనీ... ఎంతిస్తావో చెప్పు...'' అందుకున్నాడు రెండో వ్యక్తి.

ఇక లాభం లేదనుకుని కళ్లకున్న కూలింగ్‌గ్లాసెస్ తీసి క్రిందపెట్టి తిరిగి చూడకుండా వచ్చేశాడు పానకాలరావ్.

ఇంతలో ఆర్గనైజర్...''అందరూ రండి... ఇక బయలుదేరుదాం'' అని కేకపెట్టేసరికి యాత్రికులందరూ గబగబ బస్సెక్కి వాళ్ల వాళ్ల సీట్లలో కూర్చున్నారు

''అందరూ వచ్చినట్టే కదూ...?'' అప్పలనరసయ్యని అడిగాడు ఆర్గనైజర్.

''అందరూ వచ్చేశారు! కానీ..డ్రైవరే కనిపించడం లేదు!'' చెప్పాడు అప్పలనరసయ్య.

''కనిపించడం లేదా అయితే...మన పని గోయిందా..గోయిందా...'' అంటూ వెనుకసీటు శాస్త్రీ అనడం, ఆ వెంటనే ఠంగ్ మన్న శబ్దం వినిపించడం జరిగిపోయింది. క్షణాలలో మళ్లీ అక్కడ నిశ్శబ్దం తాండవమాడింది.

డ్రైవర్ కనిపించడం లేదనే సరికి మగ్వాళ్లందరూ వెతకడం కోసం బిలబిలమంటూ క్రిందకు దిగారు.

''చూడు పప్పులనరసయ్యా... మన డ్రైవర్‌కు కాస్త మందు అలవాటుంది...చిత్తుగా తాగి ఏ బ్రాందీషాపు దగ్గరైనా పడున్నాడేమో ఓసారి చూసొద్దాంరా...'' అప్పలనరసయ్యతో అన్నాడు ఆర్గనైజర్.

''నేను రాను గాక రాను. నువ్వే వెళ్ళు'' కోపంగా అన్నాడు అప్పలనరసయ్య.

''ఏం?''

''ఓ మనిషి పేరు సరిగ్గా గుర్తుపెట్టుకోలేని నువ్వేం ఆర్గనైజర్‌వయ్యా''

''అదేంటి సరిగ్గానే చెప్పానుగా..?'' అమాయకంగా అన్నాడు ఆర్గనైజర్.

''పప్పుల కాదు. అప్పలనరసయ్య నా పేరు'' అన్నాడు.

''ఇక మీదట అలాగే గుర్తుపెట్టుకుని పిలుస్తానుగానీ ముందు మనం డ్రైవర్ని వెదుకుదాం పద...'' అంటూ అప్పలనరసయ్యను తొందరపెట్టాడు ఆర్గనైజర్.

వాళ్లతో పాటు అందరూ ఆ పరిసరప్రాంతాలన్నీ వెదికారు... కానీ ఎక్కడా డ్రైవర్ కనిపించలేదు. డ్రైవర్ ఏమైనట్టు? ఎక్కడికి వెళ్లినట్టు?

# హలో ఫ్రెండ్

**పుట్టా సాయిరాం**
చదువు:బి.సి.ఎ, వయసు:23సం.లు, హాబీలు:క్రికెట్, అడ్రస్:పుట్టా సాయిరాం, సన్నాఫ్ చినరమణ, లక్కవరపు కోట-535161

**ఎం.శ్రీచరణ్**
చదువు:బి.ఇ, హాబీలు:కలం స్నేహం, అడ్రస్:ఎం.శ్రీచరణ్, రూం.నెం:6287, హాస్టల్ నెం:6, ఎం.ఎ.సి.టి, భోపాల్-462007

**కె.సతీష్‌రాజ్**
చదువు:ఫ్యాషన్ డిజైనింగ్, వయసు:25సం.లు, హాబీలు:కలం స్నేహం, అడ్రస్:కె.సతీష్‌రాజ్, విజయలక్ష్మికాలనీ, దూదివారి లైన్, చిన్నబజార్, శ్రీకాకుళం-532001

**సి.హెచ్.ఎల్లేన్‌కుమార్**
చదువు:బిఏ, వయసు:27సం.లు, హాబీలు:పుస్తక పఠనం. అడ్రస్:సి.హెచ్.ఎల్లేన్.కుమార్, 125ఐఎన్ఎఫ్ బెటాలియన్, ది గార్డ్స్, 56 ఎపిఓ

**ఎన్.వెంకటేశ్వర్లు**
చదువు:పదవతరగతి, వయసు:16సం.లు, హాబీలు:క్రికెట్, అడ్రస్:ఎన్.వెంకటేశ్వర్లు, వందనం, చింతకాని మండలం, ఖమ్మం జిల్లా-507318

**గంధం మనోహర్**
చదువు:ఏరోనాటికల్ ఇంజనీరింగ్, వయసు:26సం.లు, హాబీలు:క్రికెట్, అడ్రస్:గంధం మనోహార్, ఫ్లాట్ నెం:3, ఫోర్త్ స్ట్రీట్, ఇన్‌కంటాక్స్‌కాలనీ, ఆడంబాక్కమ్, చెన్నై-600088

**డి.రాజు**
చదువు:బికాం, హాబీలు:ఇంటీరియర్ డిజైనింగ్, అడ్రస్:డి.రాజు, సన్నాఫ్ గురుమూర్తి, ఇం.నెం:41-29/2-25, రాణీగారి తోట, కృష్ణలంక, విజయవాడ-13

**బి.మంజునాథ్**
హాబీలు:పుస్తక పఠనం. అడ్రస్:బి.మంజునాథ్, కేరాఫ్ ఎ.ఎన్.ఎల్ పార్శిల్ సర్వీస్, ఆర్టీసీ బస్టాండ్, పలమనేరు-517408

**పి.జగన్నాధ్‌రెడ్డి**
చదువు:బికాం, వయసు:28సం.లు హాబీలు: ప్లెయింగ్ కార్డ్స్, అడ్రస్:పి.జగన్నాధ్‌రెడ్డి, ఇం.నెం:9/5, సాయిపేట, కడప-516001

**కె.చంద్రశేఖర్**
హాబీలు:పత్రికలు చదవడం, అడ్రస్:కె.చంద్రశేఖర్, 15320343, ఆర్‌హెచ్‌క్యు 12 ఇంజనీర్స్ రెజిమెంట్, కేరాఫ్ 56ఎపిఓ

**ఎం.శరత్‌బాబు**
చదువు:ఎం.సి.ఎ, వయసు:22సం.లు. హాబీలు:క్రికెట్, అడ్రస్:ఎం.శరత్‌బాబు, ఇం.నెం:1-4-999, గోఖలేరోడ్, బోధన్-503185

**టి.సురేష్‌బాబు**
చదువు:బియస్సీ, హాబీలు:టీవీ చూడడం, అడ్రస్:టి.సురేష్‌బాబు, సన్నాఫ్ జయరామిరెడ్డి, గొడుగుమానిపల్లె, గుడ్యాణం పల్లె, పెనుమూర్-517126

**జి.మణియాదవ్**
చదువు:బిఎ, బిఎల్, వయసు:26సం.లు, హాబీలు:ప్రకృతి ఆరాధన, అడ్రస్:జి.మణియాదవ్, గొల్లపల్లి, నందలూరు-516150

**ఎన్.హరికృష్ణ**
చదువు:ఇంటర్, వయసు:18సం.లు, హాబీలు:క్రికెట్. అడ్రస్:ఎన్.హరికృష్ణ, సన్నాఫ్ దొరస్వామి, గొడుగుమాని పల్లె, గుడ్యాణం పల్లె, పెనుమూరు-517126

**ఎం.గణేష్**
చదువు:బియస్సీ, హాబీలు:బ్యాడ్మింటన్, అడ్రస్:ఎం.గణేష్, కేరాఫ్ వీరబ్రహ్మాచారి, ఇం.నెం:3-7-369, జ్యోతి పబ్లిక్‌స్కూల్ దగ్గర, వావిలాలపల్లి, కరీంనగర్

**టి.యోగానందరెడ్డి**
చదువు:ఎం.ఏ,ఎల్.ఎల్.బి, హాబీలు:క్రికెట్, అడ్రస్:టి.యోగానందరెడ్డి, రూం.నెం:154, గంగా హాస్టల్, శ్రీకృష్ణదేవరాయ యూనివర్శిటీ, అనంతపూర్-3

**సయ్యద్ హుస్సేన్**
చదువు:ఇంటర్, వయసు:18సం.లు,హాబీలు:సంగీతం, అడ్రస్:సయ్యద్ హుస్సేన్, సన్నాఫ్ ఇబ్రహీం, ఇం.నెం:3-10-113, సాములవాడ, భువనగిరి-508116

**డి.రాజేష్**
చదువు:ఐసిడబ్ల్యుఏ, హాబీలు:చెస్, అడ్రస్:డి.రాజేష్, ఇం.నెం:4-29-ఎ3-1, ఇందిరానగర్, మదనపల్లె-517325

---

బెల్లం చుట్టూ చేరిన చీమల్లా బస్సు చుట్టూ ప్యాసింజర్లు నిలబడి డ్రైవర్ ఎక్కడికి వెళ్లుంటాడోనని ఆత్రంగా చర్చించుకుకోసాగారు.

ఇంతలో...గుళ్ళో అంగ ప్రదక్షిణం చేసే భక్తుడిలా డ్రైవర్ బస్సు క్రిందనుంచి పొర్లుకుంటూ బయటికి వచ్చి లేచి నిలబడి ఒళ్ళు విరుచుకున్నాడు.

''ఇడుగో డ్రైవర్''ఆనందంగా గట్టిగా అరిచాడు పానకాలరావు.

''ఏడీ...ఏడీ...''ఆనందంతో బయట ఉన్న మగాళ్లతో పాటు బస్సులో ఉన్న ఆడంగులందరూ ఆతృతతో బయటకు తొంగిచూడసాగారు.

''ఓరి నీ తెలివితేటలు ఓ...ంగలు తోలా... బండ కింద దూరుకున్న బాపు కప్పలా బస్సు క్రిందే బజ్జున్నావా నా బంగారుకొండా''అన్నాడు ఆర్గనైజర్ డ్రైవర్‌తో.

ఆర్గనైజర్‌ను చూసి పళ్లికించి తన సీట్లో కూర్చున్నాడు డ్రైవర్. మగవారు రాజులందరూ బస్సును నెట్టి అది స్టార్ట్ అయ్యాక బస్సులోకి ఎక్కి వాళ్లవాళ్ల సీట్లలో కూర్చున్నారు.

బస్సు బయలుదేరింది.

ఇంతలో ఎవరో...''ఆపండి.. బస్సాపండి'' అట్టే అరిచారు. ''బస్సు ఆగదు. డ్రైవర్ నువ్వు పోనియ్'' కోపంగా అన్నాడు ఆర్గనైజర్.

''బానెట్ మీద కూర్చున్న మనిషి కనిపించడం లేదు బాబూ...అందుకే ఆపమన్నాను'' అంది ముందు సీట్లో కూర్చున్న బామ్మ.

''నాతో ముందుగానే చెప్పాడులే బామ్మ. బస్సులో రాననీ...''

''ట్రైన్‌లో వస్తాడేమో?... వెనుకసీటు శాల్తీ కిసుక్కున నవ్వి అనడం, ఆ వెంటనే ఠంగ్‌మన్న శబ్దం వినిపించాయి.

''మరెలా వస్తాడు?'' అంది బామ్మ.

''బస్సు టాప్‌మీద పడుకున్నాడు''

అక్కడైతే ఎవరూ తనపై మార్నింగ్ వాక్ చేసే ప్రమాదం లేదని. అక్కడే పడుకుంటానని చెప్పి పైకి ఎక్కేసాడు....ఇప్పటికి గుర్రుపెడుతూ ఉండవచ్చు..''

''నిద్రట్లో పొర్లే అలవాటుంటే ఇక ఇంతే సంగతులు..'' వెనుకసీటు శాల్తీ కిసుక్కున నవ్వి అనడం. ఆ వెంటనే ఠంగ్ మన్న శబ్దం వినిపించాయి.

''ఓ విషయం గమనించావా?'' ఆర్గనైజర్‌తో అన్నాడు అప్పలనరసయ్య.

''ఏంటదీ?'' అడిగాడు ఆర్గనైజర్.

''వెనుకసీటు శాల్తీ చీకటి పడితే ఇన్ని జోకులేస్తున్నాడా. పగలు సల్లైత్తు మాటంటే ఒట్టు...ఎందుకంటావ్?''

''ఎందుకంటే ఆయన పళ్ళు ఎత్తు?'' నాళ్ల విడ గొంతు వినిపించింది.

''ఆఁ...''అంటూ నోరు తెరుచుకుని అలాగే ఉండిపోయారిద్దరూ.

బస్సు గాలిని చీల్చుకుంటూ ముందుకు దూసుకు వెళ్లసాగింది.

*